రాగం : తాళం : గానం :

రచన : కలగ కృష్ణమోహన్ సంగీతం : కె. రామాచారి

# 50. ఒక్కసారి

ప॥ ఒక్కసారి నువు కనిపిస్తే చాలని ఉంటుంది... ఎదలో

ప్రతిక్షణమూ నువు నాతోనే ఉండాలని ఉంటుంది ॥ ఒక్కసారి ॥

చ॥1 నాకు తెలియవా నిను నిలవేసే బాధ్యతలూ బంధాలూ

నీ హృదయంలో నాకై మసిలే మమతలు మమకారాలూ

అందుకనే ఎపుడో ఒకసారి చూస్తే చాలని ఉంటుంది.. ఎదలో

ప్రతిక్షణం నువు నాతోనే ఉండాలని ఉంటుంది ॥ ఒక్కసారి ॥

చ॥2 మనమైనా అనుకోలేదే ఇలా కలిసిపోతామనీ

మనసున మరిగే ఆశలు దాచి బతుకు మలుచుకోవాలనీ

రేపటి ఆలోచన రాగానే దిగులుగా ఉంటుంది..ఎదలో

ప్రతిక్షణం నువు నాతోనే ఉండాలని ఉంటుంది ॥ ఒక్కసారి ॥

చ॥2 కాలం పంచన జ్ఞాపకాలతో కాలం గడిచిపోదా – చిర

కాలం కలిసి బ్రతికే ఆ కాలం మరలరాదా – నీ

ప్రేమ పరిమళం కలకాలం నాదైతే చాలని ఉంటుంది... ఎదలో

ప్రతిక్షణం నువు నాతోనే ఉండాలని ఉంటుంది ॥ ఒక్కసారి ॥

LITTLE MUSICIANS ACADEMY LMA INDIA బాలగాంధర్వ Since 1999